ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.05.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీఎస్ఎఫ్ జవాన్లతో పాటు ప్రజలు, పౌర పరిపాలన యంత్రాంగం, స్థానిక పోలీసులు సైన్యం సమిష్టిగా భద్రతకి సంబంధించిన బాధ్యతలను పంచుకునేలా కొత్త విధానం రూపొందిస్తున్నామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చెప్పారు.
2. మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ ఐదు రోజుల భారత పర్యటన నిమిత్తం ఈ ఉదయం బీహార్‌లోని గయకు చేరుకోనున్నారు.
3. మన దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు తగు మొత్తంలో ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న న్యూ చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి గుజరాత్ టైటాన్స్ ఫైనల్లోకి ప్రవేశించింది.

---

**SHAH-BHUJ VISIT**

**కొత్తగా** ఆవిర్భవిస్తున్న భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా సరిహద్దు భద్రతా దళానికి అదనపు బాధ్యతలను అప్పగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గుజరాత్‌లోని భుజ్ పరిధిలో గల భారత్-పాకిస్తాన్ సరిహద్దు వెంబడి వ్యూహాత్మకంగా కీలకమైన రెండు కొత్త బోర్డర్ అవుట్ పోస్ట్‌లను ప్రారంభించిన అనంతరం, నిన్న అక్కడ బీఎస్ఎఫ్ జవాన్లతో ముచ్చటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఎస్ఎఫ్ స్థాపించిన 60వ సంవత్సరంలో, సరిహద్దు భద్రతకు సంబంధించిన బీఎస్ఎఫ్ భావనను పూర్తిగా మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు అమిత్ షా తెలిపారు. కేవలం సరిహద్దు భద్రత అనే సంప్రదాయ పద్ధతి స్థానంలో 'ప్రాంతీయ భద్రత'

టెరిటోరియల్ సెక్యూరిటీ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెడుతూ, 'చతుర్భుజ భద్రతా గ్రిడ్' క్వాడ్రాంగులర్ సెక్యూరిటీ గ్రిడ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ చొరవ ద్వారా బీఎస్ఎఫ్ జవాన్లతో పాటు ప్రజలు, పౌర పరిపాలన విభాగం, స్థానిక పోలీసులు సైన్యం సంయుక్తంగా ప్రాథమిక బాధ్యతలను పంచుకుంటారని ఆయన తెలిపారు. స్మార్ట్ బోర్డర్ సెక్యూరిటీ ప్రాజెక్ట్ కింద సరిహద్దు వెంబడి భద్రతా గ్రిడ్‌లను బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని హోం మంత్రి చెప్పారు. ఈ ప్రయత్నం కోసం వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నామని, డ్రోన్లు, రాడార్లు, వాచ్‌టవర్లు, అత్యాధునిక సాంకేతికత భద్రతా సిబ్బంది మోహరింపు ద్వారా అత్యంత పటిష్టమైన భద్రతా గ్రిడ్ ఏర్పడుతుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## S/B - AMIT SHAH

ఇది పూర్తయిన తర్వాత దేశ సరిహద్దులను ఉల్లంఘించేందుకు ఎవరూ సాహసించలేరని ఆయన స్పష్టం చేశారు. అన్ని విధాలుగా "చొరబాట్లకు ఆస్కారం లేని" (లీక్ ప్రూఫ్) భద్రతా గ్రిడ్‌ను స్థాపించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని అమిత్ షా పేర్కొన్నారు. మన సరిహద్దులను సురక్షితంగా ఉంచడం అక్రమ వలసలను నిర్మూలించడం దేశ జనాభా దామాషాను (డెమోగ్రఫీని) రక్షించడంలో చాలా కీలకమని ఆయన పునరుద్ఘాటించారు. ఆరు దశాబ్దాలుగా దేశానికి 'మొదటి రక్షణ శ్రేణి' (ఫర్స్ట్ లైన్ ఆఫ్ డిఫెన్స్)గా నిరుపమానమైన సేవలు అందిస్తున్నందుకు సరిహద్దు భద్రతా దళాన్ని అమిత్ షా ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్‌తో ఉన్న బంగ్లాదేశ్ సరిహద్దు గురించి మంత్రి ప్రస్తావిస్తూ.. ఆ రాష్ట్రంలో సరిహద్దు వెంబడి ఫెన్సింగ్ పూర్తి కాకపోవడమే దేశ భద్రతా గ్రిడ్‌లో ఉన్న అతి పెద్ద లోపాలలో ఒకటిగా ఉండేదన్నారు. అయితే, అక్కడ కొత్త రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడటంతో చాలా కాలంగా ఉన్న ఈ ప్రతిష్టంభన తొలగిపోయిందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేవలం వారం రోజుల్లోనే సరిహద్దు ఫెన్సింగ్ కోసం భూమిని కేటాయించిందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------------

**MORN MYANMAR PREZ-VISIT**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ ఐదు రోజుల భారత పర్యటన నిమిత్తం ఈ ఉదయం బీహార్‌లోని గయకు చేరుకోనున్నారు. ఆయనతో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా రానుంది. ప్రస్తుత హోదాలో అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ భారతదేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. గయలో మయన్మార్ అధ్యక్షుడు మహాబోధి ఆలయం సుజాత ఆలయాలలో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. అనంతరం ఆయన ఈరోజే న్యూఢిల్లీకి చేరుకోనున్నారు. ఈ సాయంత్రం కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో ఆయన భేటీ కానున్నారు. రేపు, మయన్మార్ అధ్యక్షుడు భారత్-మయన్మార్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. సోమవారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ చర్చలు జరపనున్నారు, ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై వీరిద్దరూ చర్చించనున్నారు. నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్.. ఇరు దేశాల అధినేతల మధ్య జరిగే ఈ సమావేశంలో భారత్-మయన్మార్ సంబంధాల పరిధిలోని అన్ని అంశాలు చర్చకు వస్తాయని తెలిపారు.

**NSD**

-------------------------------

**GOVT-FUEL RESERVES**

ప్రశ్చాత్త్ర పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాలకు ఆటంకం ఏర్పడుతున్న నేపథ్యంలో, కనీసం 30 రోజులకు సరిపడా ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (LPG) నిల్వలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలను ప్రభుత్వం కోరింది. పశ్చిమ ఆసియా సంక్షోభంపై నిన్న జరిగిన అంతర-మంత్రిత్వ శాఖల పత్రికా సమావేశంలో పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ ఈ విషయాన్ని వెల్లడించారు. సరఫరాలో తలెత్తే ఆటంకాల నుండి రక్షణ పొందేందుకు

తీసుకుంటున్న ముందస్తు చర్యలను వివరిస్తూ, భారతదేశం ముడి చమురు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు కూడా కృషి చేస్తోందని శర్మ చెప్పారు.

**S/B SUJATA SHARMA**

దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ముడి చమురు సహజ వాయువు సరిపడా నిల్వలు ఉన్నాయని సంయుక్త కార్యదర్శి తెలిపారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అసీమ్ మహాజన్ మాట్లాడుతూ, గల్ఫ్ పశ్చిమ ఆసియా ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని చెప్పారు. భారతీయ పౌరులకు సకాలంలో సహాయం అందించడానికి ఆ ప్రాంతంలోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు 24 గంటల హెల్ప్‌లైన్లను నడుపుతున్నాయని ఆయన తెలిపారు.

**BYTE – ASEEM MAHAJAN**

**NSD**

**-------------------------------**

**NATIONAL SEED RESERVED**

రైతులకు విత్తనాల లభ్యతను నిర్ధారించడానికి 1 లక్షా 74 వేల క్వింటాళ్ల జాతీయ విత్తన నిల్వను ఏర్పాటు చేసినట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో ఖరీఫ్ ప్రచారం 2026 కోసం నిర్వహించిన జాతీయ వ్యవసాయ సదస్సు రెండో రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటివరకు తొమ్మిది లక్షల 76 వేల రైతు ఐడీలను (ఫార్మర్ ఐడీలను) సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇకపై వివిధ ప్రభుత్వ పథకాలను పొందడానికి రైతులకు విడివిడిగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదని ఆయన చెప్పారు.

**NSD**

**-------------------------------**

**PRADHAN-SAMAGRA SHIKSHA**

సమగ్ర శిక్షా అభియాన్ కింద నిధుల విడుదల వాటి వినియోగంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో 'సమగ్ర శిక్ష 3.0'ను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ఫలితాల ఆధారితంగా మార్చడంపై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ ఏడాది నుండి సమగ్ర శిక్షా అభియాన్, పీఎం-పోషణ్, ఉల్లాస్,

పీఎం-శ్రీ ఇతర ప్రతిష్టాత్మక కార్యక్రమాల వంటి కీలక పథకాలను అనుసంధానం చేస్తూ ఒక సమగ్ర విధానాన్ని అవలంబించనున్నట్లు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

**-------------------------------**

**SUPREME COURT**

తీర్పులను రిజర్వ్ చేసిన మూడు నెలల లోపే వాటిని వెలువరించాలని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని హైకోర్టులను సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది. తీర్పుల ప్రకటనలో జరిగే ఆలస్యం వల్ల వ్యాజ్యదార్లకు (లిటిగెంట్లకు) పూడ్చలేని నష్టం జరుగుతుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో వేగవంతమైన నిర్ణయాలు అవసరమని నొక్కిచెబుతూ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం, బెయిల్ దరఖాస్తులపై ఆదేశాలను అదే రోజున వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ వాటిని రిజర్వ్ చేసినట్లయితే, మరుసటి రోజే తీర్పును ప్రకటించి, అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. పలు మార్గదర్శకాలను జారీ చేస్తూ, బెయిల్ లేదా శిక్షల నిలిపివేత (సెంటెన్స్ సస్పెన్షన్) ఉత్తర్వులు వెలువడిన వెంటనే వాటిని జైలు అధికారులకు చేరవేయాలని, విచారణ ఎదుర్కొంటున్న ఖైదీలను ప్రాధాన్యత ప్రకారం అదే రోజున లేదా గరిష్టంగా మరుసటి రోజుకల్లా విడుదల చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**NSD**

**-------------------------------**

**IPL CRICKET**

క్రికెట్‌లో, న్యూ చండీగఢ్‌లో జరిగిన క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2026 ఫైనల్లోకి దూసుకెళ్లింది. 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, 2022 ఛాంపియన్ అయిన గుజరాత్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో కేవలం 18.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లోనే 104 పరుగులు చేశారు.

అంతకుముందు, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 96 పరుగులు చేశాడు. ఫైనల్ మ్యాచ్ రేపు రాత్రి 7:30 గంటలకు అహ్మదాబాద్‌లో ప్రారంభం కానుంది.

**NSD**

------------------------------

**SHAH-BHUJ VISIT:** Union Home Minister Amit Shah has said, the government is considering assigning additional areas of responsibility to the Border Security Force (BSF) to make it more effective in dealing with emerging security challenges. Mr Shah made the remarks while interacting with BSF personnel at Bhuj in Gujarat yesterday, after inaugurating two strategically crucial new border outposts on the India-Pakistan border. Mr Shah said, in the 60th year of the BSF's establishment, a decision has been taken to completely transform the BSF's concept of border security. He announced the establishment of a quadrangular security grid, introducing a new concept of 'territorial security' to replace the traditional approach of mere border security. He added that this initiative would entail a primary responsibility shared among the public, the civil administration, the local police, and the military, alongside the BSF personnel. The Home Minister said, under the Smart Border Security Project, efforts are underway to fortify the security grids along the borders. He said, the endeavor involves an investment running into thousands of crores of rupees, and expressed confidence that the deployment of drones, radars, watchtowers, state-of-the-art technology, and security personnel will result in the creation of a robust security grid. He asserted that once established, no one will dare to breach country's borders. Mr Shah said, the government has formulated an action plan aimed at establishing a "leak proof" security grid in every respect, highlighting that previously sensitive zones like Sir Creek and Harami Nala have now been fortified with watchtowers and proper connecting roads. He assured that the entire region will become completely secure from any external threat within the next two years. Mr Shah said securing our borders and eradicating illegal immigration is vital to protecting the nation's demography. Mr. Shah lauded the Border Security

Force for flawlessly serving as the nation's 'First Line of Defence' for six decades. Referring to the Bangladesh border with West Bengal, the Minister said, one of the most significant gaps in the country's security grid was the incomplete fencing along the border in the state. However, he noted that the long-standing deadlock has ended with the formation of the new state government. He said the West Bengal government provided land for border fencing within a week. The Minister expressed confidence that the completion of the fencing would help curb infiltration. He added that the installation of technological fencing is also being expedited in forested areas and along riverine stretches to prevent infiltration through these routes.

**MORN MYANMAR PREZ-VISIT:** President of Myanmar, U Min Aung Hlaing will arrive at Gaya in Bihar this morning on a five-day visit to India. He will be accompanied by a high-level delegation comprising several Cabinet Ministers, senior officials and business leaders. This will be the first visit of President U Min Aung Hlaing to India in his current capacity. At Gaya, the President of Myanmar will offer prayers at the Maha Bodhi temple and at Sujata Temple. President U Min Aung Hlaing will arrive in New Delhi later in the day. He will meet External Affairs Minister Dr. S. Jaishankar this evening. Tomorrow, the Myanmar President will expected to participate in Myanmar-India business forum. On Monday, President U Min Aung Hlaing will hold discussions with Prime Minister Narendra Modi on further strengthening the historical and civilisational ties between the two countries.

Briefing media in New Delhi yesterday, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, all issues that form part of the gamut of relations between Myanmar and India will come up for discussions during meeting between the two leaders. He further stated that India looks forward to welcoming the President of Myanmar. He further stated that

**(S/B RANDHIR JAISWAL)**

**GOVT-FUEL RESERVES:** The government has asked public sector oil marketing companies to set up Liquefied Petroleum Gas (LPG) reserves for at least 30 days as West Asia conflict persist disrupting global energy supplies. Joint secretary at the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma stated this while talking to reporters yesterday during the

inter-ministerial press briefing on the West Asia conflict. Outlining the precautionary measures to safeguard against supply shocks, Ms Sharma said, India was also working to increase crude oil storage capacity. Ms Sharma said, the government is working to strengthen fuel security through strategic reserves and ensuring uninterrupted supply, even as steps continue to be taken against hoarding. She said, the government has asked state-run oil marketing companies Indian Oil Corporation, Bharat Petroleum and Hindustan Petroleum to prepare plans for the additional storage over and above regular commercial inventories.

**(S/B SUJATA SHARMA)**

The Joint secretary said, the country has sufficient stocks of petrol, diesel, LPG, crude oil and natural gas. Additional Secretary (Gulf) in the Ministry of External Affairs, Aseem Mahajan, said that the government is closely monitoring developments in the Gulf and West Asia region. He said Indian Embassies and Consulates in the region are operating round-the-clock helplines to provide timely assistance to Indian nationals. Mr. Mahajan added that the overall flight situation continues to improve, with additional flights operating from the region to various destinations across India.

**(BYTE – ASEEM MAHAJAN)**

**PRADHAN-SAMAGRA SHIKSHA:** Union Education Minister Dharmendra Pradhan held a detailed review meeting on fund release and utilisation under Samagra Shiksha Abhiyan, with focus on making Samagra Shiksha 3.0 more efficient, transparent and outcome-oriented. In a social media post, Mr Pradhan said an integrated approach through convergence of key schemes, including Samagra Shiksha Abhiyan (SSA), PM-POSHAN (Pradhan Mantri Poshan Shakti Nirman), Understanding of Lifelong Learning for All in Society (ULLAS), PM-SHRI (Pradhan Mantri Schools for Rising India) and other flagship programmes, will be undertaken from this year.

**IPL CRICKET:** In Cricket, Gujarat Titans have stormed into the final of the IPL 2026 with a commanding seven-wicket victory over Rajasthan Royals in Qualifier Two at New Chandigarh. Chasing a formidable target of 215 runs, the 2022 champions produced a batting masterclass, reaching 219 for three in just 18.4 overs. Skipper Shubman Gill led from the front with a scintillating 104 off 53 balls while Sai Sudharsan scored 58 runs. Shubman Gill was adjudged Player of the Match. Earlier, opting to bat first, Rajasthan

Royals posted an imposing 214 for six in stipulated 20 overs. Young opener Vaibhav Sooryavanshi starred with a brilliant 96. The Summit Clash will be played in Ahmedabad tomorrow with the match scheduled to begin at 7:30 PM.

The Supreme Court today directed all High Courts across the country to pronounce judgments within three months of reserving them. The Apex Court also noted that delays in the delivery of judgments can cause irreparable harm to litigants. Emphasizing that faster decisions are required in cases of personal liberty, a bench comprising Chief Justice Surya Kant and Justice Joymalya Baghchi said that orders in bail applications should be pronounced the same day, and if they are reserved, they must be pronounced and uploaded the next day. Issuing a slew of directions, the top court said that order of bail or sentence suspension should be communicated to the jail authorities as soon as it is pronounced and the under-trial convict should be released preferably the same day or at most the next day.

Union Agriculture Minister Shivraj Singh Chouhan today said that a national seed reserve of 1 lakh 74 thousand quintals has been established to ensure the seed availability to the farmers. Addressing media on the second day of National Conference on Agriculture for Kharif campaign 2026 in New Delhi, Mr Chouhan said that nine lakh 76 thousand farmer IDs have been created so far. He said that the farmers will no longer need separate documents to access different schemes. Mr Chouhan stressed the need for transparency in fertiliser distribution, prevention of black marketing and ensuring proper supply to genuine farmers. He said that the government remains committed to protecting farmers' interests and ensuring that fertilizers are utilized solely for agricultural purposes.